

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి ... | క... | బుధవారం, 17 ఏప్రిల్ 2024 | పేజీలు 9 | వెల రూ. 5.00

Publi... | Vijay... | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



విలేఖర్లకు, పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోబిలాషులకూ శ్రీరామ నవమి శుభాకాంక్షలు



మీ..
డా. కె. హరినాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్


# చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ



- రాళ్లు వేయండి.. అంతమొందించండని పిలుపునిస్తున్నాడు
- కార్లు మార్చినట్లు దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నాడు
- ఇదేం అన్యాయం అని అడిగితే ఈ మధ్య బీపీ వస్తుంది
- ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా?
- అబద్ధాలతో వస్తున్న కూటమి నేతలకు బుద్ధి చెప్పండి
- అభివృద్ధి చేస్తున్న నాకే ఓటేసి గెలిపించండి
- భీమవరం 'మేమంతా సిద్ధం' బహిరంగ సభలో సీఎం జగన్

ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబును, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు. రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమల వుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు.

\- భీమవరం, శ్రీచక్ర

2








## గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ

- రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం
- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సీఎం రేవంత్ హామీ

2

## ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతర్

- కొందరు అధికారులు అధికార పార్టీకి ఊడిగం
- ఇసీకి ఫిర్యాదు చేసిన తెలుగు దేశం నేతలు

2

## పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్..

- ఇక్కడ మంత్రి పెద్దిరెడ్డిదే రాజ్యం
- పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన బాబు, జగన్
- పీలేరు సభలో విమర్శలు గుప్పించిన షర్మిల



**తిరుపతి,ఏప్రిల్16(శ్రీచక్ర) :**

పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్.. ఇక్కడ పెద్దిరెడ్డిదే రాజ్యం. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిల కన్ను సన్నులో ఎమ్మెల్యే పని చేస్తాడు.. పెద్దిరెడ్డి ఏం చెప్తే..దాని ఎమ్మెల్యే అమలు చేస్తాడు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేకు ఎలాంటి స్వతంత్రత లేదన్నారు. అలాగే పెద్దిరెడ్డి నిరంకుశ రాజ్యం నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం. పీలేరు బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి భారీగా అవినీతికి పాల్పడారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. 10 ఏళ్లుగా బాబు, జగన్‌లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని.. రాష్ట్ర హక్కుల కోసం ఎవరు పోరాడలేదని విమర్శించారు. ప్రత్యేక హోదా సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవని.. హోదా 15 ఏళ్లు కావాలని పట్టుబట్టిన బాబు.. హోదా అంటే జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రాదో అని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక ఒక్కరి చేత కూడా రాజీనామా చెయ్యించలేదని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని.. మన చేతిలో చిప్ప పెట్టారని మండిపడ్డారు. జగన్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. వైఎస్ఆర్ హయాంలో రైతే రాజు అని.. రుణమాఫీ దగ్గర నుంచి మద్దతు ధర వరకు వైఎస్ఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. వ్యవసాయానికి సబ్సిడీ పథకాలను వైఎస్ఆర్ అమలు చేశారన్నారు. జగన్ పాలనలో కనీసం పంట నష్టం జరిగితే పరిహారం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రిప్‌పై కూడా సబ్సిడీ లేదని.. ఇన్పుట్ సబ్సిడీని బంద్ చేసారన్నారు. జగన్ పాలనలో అప్పులేని రైతు లేదని షర్మిల అన్నారు. వైఎస్ఆర్ హయాంలో రేషన్ షాపుల్లో 11 రకాల వస్తువులు ఇచ్చేవారని.. ఇప్పుడు బియ్యం తప్పా అన్ని బంద్ అయ్యాయన్నారు. రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు పెంచారని దుయ్యబట్టారు. ఒక చేత్తో ఇచ్చి.. ఇంకో చేత్తో గుంజుకుంటున్నారన్నారు. మట్టి చెంబు ఇచ్చి.. వెండి చెంబు గుంజుకుంటున్నారని విరుచుకుపడ్డారు. జగన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అని చెప్పి.. సర్కారే మద్యం అమ్ముతుందని.. ఇదేనా మద్య నిషేధం అంటూ నిలదీశారు. రాష్ట్రం అంతా మాఫీయా మయం అయ్యిందన్నారు. హత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు పెట్రేగిపోతున్నాయన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు. టీడీపి, వైసీపీలకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని.. కాంగ్రెస్‌తోనే 10 ఏళ్లు హోదా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## తొలిదశ పోలింగ్‌కు ఈసీ కసరత్తు

- 19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(శ్రీచక్ర):**



తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్ధం చేస్తుంది. తొలిదశలో ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిల్‌బిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దౌర్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

## శిరోముండనం కేసులో జైలుశిక్ష

- వెంటనే బెయిల్ మంజూరు
- హైకోర్టులో అప్పీల్ చేస్తానన్న తోట

**విశాఖపట్నం,ఏప్రిల్16(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదలైంది. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులుకుకు విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే శిరోముండనం కేసులో సస్పెన్షన్ ఆఫ్ జడ్జిమెంట్ కోసం కోర్టులో తోట త్రిమూర్తులు, సహ నిందితులు అప్పీల్ చేశారు. వీరి అభ్యర్థన మేరకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ... 28 సంవత్సరాలుగా ఈ కేసు నడుస్తోందని చెప్పారు. న్యాయపరంగా ఇచ్చిన తీర్పుని గౌరవిస్తున్నానని తెలిపారు. తనకు వ్యక్తిగతంగా జరిగిన అన్యాయంపై హైకోర్టులో అప్పిల్ వేస్తానని అన్నారు. ఆ కోర్టులో తప్పకుండా తనకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నానని చెప్పారు. తాను ఈ కేసులో నిర్దోషిగా బయటకు వస్తాననే నమ్మకం తనకుందన్నారు. రాజకీయంగా కొంతమంది ఈ కేసును ఆసరాగా తీసుకొని తనపై విమర్శలు చేశారని మండిపడ్డారు. ఈ కేసు పెట్టిన తర్వాత కూడా తాను మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యానంటే ప్రజల మద్దతు తనకుందని అర్థం చేసుకోవాలని చెప్పారు. మండపేట ఎన్నికల్లో కూడా దళిత సోదరులు తన వెంట ఉండి గెలిపిస్తారనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాలకు, ఈ కేసుకు సంబంధం లేదని తోట త్రిమూర్తులు తేల్చిచెప్పారు.

## ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతర్

- కొందరు అధికారులు అధికార పార్టీకి ఊడిగం
- ఇసికి ఫిర్యాదు చేసిన తెలుగు దేశం నేతలు

**అమరావతి,ఏప్రిల్16(శ్రీచక్ర):**

ఎన్నికల సంఘం పలుమార్లు చెప్పినా కొంతమంది ప్రభుత్వాధికారులు పట్టించుకోవట్లేదని తెలుగుదేశం సీనియర్ నేత వర్లరామయ్య అన్నారు. ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాను తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం నాడు కలిసి పలు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ..సీఈవో మీనాను కలిశామని.. ఎంత చెప్పినా అధికారుల్లో మార్పులు రావడం లేదన్నారు. వారు జగన్ సేవలో తరిస్తున్నారని మండిపడ్డారు. ప్రవీణ్ ప్రకాష్ అనే అధికారి జగన్ వద్ద మోకాళ్లపై నిలబడి మాట్లాడుతారని ధ్వజమెత్తారు. గతంలో పేరెంట్స్‌తో మీటింగ్ పెడతామన్నారని.. కానీ ఎన్నికల సంఘం ఆదేశాలతో ఆపారని చెప్పారు. ఇప్పుడు అన్ని స్కూళ్లలో పేరెంట్స్ మీటింగ్ పెడుతామంటున్నారన్నారు. ఇప్పుడు ఎందుకు ఈ మీటింగ్... ఈనెల 23వ తేదీన పేరెంట్స్ మీటింగ్ ఎలా పెడతారని ప్రశ్నించారు. ఆ మీటింగ్‌లో వైసీపీకి ఓటెయ్యాలని చెపుతారా అని ప్రశ్నించారు. మండపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు వలంటీర్లతో ర్యాలీ తీస్తున్నారని చెప్పారు. వలంటీర్లను రాజీనామా చేయాలని కోరుతున్నారని.. వారు పార్టీకోసం పనిచేయడాకే అన్నట్టు వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కనిగిరిలో కూడా వైసీపీ అభ్యర్థి వలంటీర్లు రాజీనామా చేయాలని తమపార్టీకి పని చేయాలని చెబుతున్నారని అన్నారు. వలంటీర్ల ఆత్మగౌరవాన్ని కించపరిచేలాగా వైసీపీ నాయకులు ఎందుకు మాట్లాడుతున్నారని నిలదీశారు. నిన్న సెంట్రల్ నియోజకవర్గంలో గులకరాయితో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని చంపాలని చూశారని అంటున్నారని చెప్పారు. ఇలాంటి డ్రామా ఆడడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్టు వైసీపీ నేతలు నిన్న రోడ్లపై ధర్నాలు చేస్తారా అని నిలదీశారు. ఎన్నికల సంఘం పర్మిషన్ తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఇంత చేస్తుంటే ఏసీపీ, సీఐ ఎందుకు పట్టించుకోట్లేదని ప్రశ్నించారు. ఇలాంటి అధికారులను పెట్టుకుని ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.ఏసీపీని, సీఐని ఎన్నికల డ్యూటీ నుంచి తప్పించాలని కోరారు. జగన్ ఆస్కార్ అవార్డు ఇచ్చేంత పెద్ద నటుడని సెటైర్లు గుప్పించారు. గజమాల గీసుకొని దెబ్బ తగిలితే గులకరాయి డ్రామా ఆడారని ఎద్దేవా చేశారు. ఎన్నికల అధికారులు వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి జవహర్ మండిపడ్డారు. విజయవాడ సీపీ చంద్రబాబుకు శిక్షపడింది అనగానే తన ముందే కంగ్రాట్స్ చెబుతారా అని ధ్వజమెత్తారు. వాసుదేవరెడ్డిని బదిలీ చేసినట్టే ఆయన్ను కూడా బదిలీ చేయాలని కోరామని జవహర్ చెప్పారు.

# చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ

- రాళ్లు వేయండి.. అంతమొందించండని పిలుపునిస్తున్నాడు
- కార్లు మార్చినట్లు దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నాడు
- ఇదేం అన్యాయం అని అడిగితే ఈ మధ్య బీపీ వస్తుంది
- ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా?
- అబద్దాలతో వస్తున్న కూటమి నేతలకు బుద్ది చెప్పండి
- అభివృద్ది చేస్తున్న నాకే ఓటేసి గెలిపించండి
- భీమవరం 'మేమంతా సిద్ధం' బహిరంగ సభలో సీఎం జగన్

**భీమవరం,ఏప్రిల్16(శ్రీచక్ర) :**

ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబును, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు. రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమల వుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ మీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉమ్మడి పపశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లపై నిప్పులు చెరిగారు. మోసాలు పొత్తులను నమ్ముకొని బాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క జగన్‌కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు. వీళ్లందరూ నాపై బాణాలు ఎక్కుపెట్టారు. వారి బాణాలు తగిలేవి.. జగన్‌కా? సంక్షేమ పథకాలకా? అని సభకు హాజరైన అవేష జనవాహినిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంచి చేసే ఒక్కడి కోసం నిలుస్తారా..? మోసాల చేసేందుకు మూకుమ్మడిగా వచ్చే వాళ్లను ఆదరిస్తారా? నిర్ణయించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సీఎం జగన్.. ప్రశ్నిస్తే చంద్రబాబు, పవన్, పురంధేశ్వరిలకు బీపీ వస్తుందని సెటైర్లు వేశారు. చంద్రబాబుతోనే అభివృద్ధి అంటూ భజంత్రీల భజనపైనా విరుచుకుపడ్డారు. ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హామీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యంకానీ హామీలతో బాబు మళ్లీ వస్తున్నాడని.. ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగిపోతాయని అన్నారు. మీ బిడ్డ వైఎస్ జగన్‌ది పేదలపక్షమని.. తనకు ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమది పేదలపక్షం అని.. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలంటూ కోరారు. కూటమి నేతలకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయంటూ చెప్పారు. చంద్రబాబు కోపంతో శాపనార్థాలు పెడుతున్నారని.. తన పైన రాళ్లేయమని, అంతం చేయమని చెబుతున్నారంటూ పేర్కొన్నారు. ఓ వ్యక్తి నియోజకవర్గాలను మారుస్తున్నాడని.. అందరూ కలిసి తన ఒక్కడిపైనే దాడి చేస్తున్నారన్నారు.తనకు పేదల సైన్యం అండగా ఉందన్న జగన్.. 58 నెలలుగా నేరుగా లబ్దిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మంచి చేయడం తమ ప్రోగ్రెస్ రిపోర్ట్ అని.. మోసాలు చేయడమే చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ఓవైపు చెరువులో కొంగలా చేపలను తింటూ.. మరోవైపు జపం చేస్తున్నట్లు నటిస్తున్నారని మండిపడ్డారు..సీఎం వైఎస్ జగన్. ఆ ప్రశ్న అడిగినందుకే తనపై చంద్రబాబుకు కోపం ఎక్కువయిందన్నారు. మోసాలు పొత్తులను నమ్ముకొని చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు దత్తపుత్రుడు..నియోజకవర్గాలను సైతం అలవోకగా మార్చేస్తున్నాడని ఆరోపించారు..జగన్. ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే..ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తోందని సెటైర్లు వేశారు. ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా? అని ప్రశ్నించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై మరోసారి ఘాటుగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాన్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ చేసిన వ్యాఖ్యలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నాలుగేళ్లకోసారి కార్లు మార్చినట్లుగా దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నారని జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రస్తుతం నియోజకవర్గాలను కూడా అలవోకగా మారుస్తున్నారని అన్నారు. పెళ్లికి ముందు దత్తపుత్రుడు పవిత్రమైన హామీలు ఇచ్చి పిల్లల్ని పుట్టించిన తర్వాత భార్యలను వదిలేశారని జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒకసారి చేస్తే పొరపాటు అని.. మళ్లీ మళ్లీ చేస్తే అది అలవాటు అని అంటారని జగన్ అన్నారు. ' దత్తపుత్రా దత్తపుత్రా.. పెళ్లికి ముందు పవిత్రమైన హామీలిచ్చి పిల్లల్ని పుట్టించి.. పెళ్లి కాగానే నాలుగేళ్లకోసారి కార్లు మార్చేసినట్లుగా భార్యలను వదిలేసి ఇప్పుడు నియోజకవర్గాలను కూడా అలవోకగా వదిలేస్తున్నావు. ఏం మనిషివయ్యా నువ్వూ అని అడిగా.. అందుకే దత్తపుత్రుడిలో ఈ మధ్య బీపీ బాగా కనిపిస్తుంది. అయ్యా దత్తపుత్రా.. ఒకసారి చేస్తే పొరపాటు. మళ్లీ మళ్లీ చేస్తే దాన్ని అలవాటు అంటారయ్యా దత్తపుత్రా.. పవిత్రమైన సంప్రదాయాలను నడిరోడ్డు పైకి తీసుకురావడము... ఆడవారి జీవితాలను చులకనగా చూపించడము ఘోరమైన తప్పు కాదా అని అడుగుతావున్నాను. ఇది నేను అడిగితే తప్పు అట. ఇలా అడిగినందుకు చంద్రబాబుకు, దత్తపుత్రుడికి, చంద్రబాబు వదిన పురందేశ్వరికి కూడా కోపం వస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు గురించి విమర్శలు చేస్తూ.. ఆయన జీవితమంతా వెన్నుపోట్లు, కుట్రలు, పొత్తులతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బాబు వస్తే జాబులు రావడం కాదని.. ఉన్నవి కూడా ఊడిపోతాయని విమర్శించారు. 2014లో కూడా కూటమి నేతలు మేనిఫెస్టో ఇంటింటికీ పంపి హామీలను గాలికొదిలారని అన్నారు. జగన్‌కు అనుభవం లేదని.. చంద్రబాబుకు అనుభవం ఉందని అదే పనిగా చెప్పుకున్న విషయాన్ని జగన్ గుర్తు చేశారు. ఇదిగో మైక్రోసాఫ్ట్, అదిగో సింగపూర్ అంటూ చంద్రబాబు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారని అన్నారు. ఈ ఎన్నికలు మన తలరాతను మార్చేవి. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమే.. దుష్టచతుష్టయ కూటమిని అడ్డుకునేందుకు మీరంతా సిద్ధమా? అని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

- 8 సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం
- 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి
- కేవలం 2 సీట్లకే పరిమతం కానున్న బిఆర్ఎస్
- హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ
- ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్16(శ్రీచక్ర):**

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీలకు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులంతా ఉద్ధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫున ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెఇటిరా÷- తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తు న్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది. తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని విశ్లేషించింది. హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ - సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడ నున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్-2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.

# గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ

- రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం
- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ

**హైదరాబాద్,ఏప్రిల్16(శ్రీచక్ర) :**

గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్‌ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. 'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళ్తున్నారని అన్నారు. బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అంటూ తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. '2018లో నేను ఓడిపోయాను కాబట్టే 2019లో ఎంపీ అయ్యాను. ఆ తర్వాత 2023లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాను. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు కాబట్టి.. 2024లో కేంద్ర మంత్రి అవుతారని అన్నారు. ఇక, తాను ఎమ్మెల్యేగా ఓడిపోతే కొందరు బాధ పడ్డారని.. తన శత్రువులు సంతోష పడ్డారని పేర్కొన్నారు. గల్ఫ్ వలసలు ఎక్కువగా ఉన్న నిజామాబాద్ నుండి టి.జీవన్ రెడ్డిని లోక్‌సభకు పంపించవల్సిందిగా ముఖ్యమంత్రి ప్రవాసీయులకు విజ్ఞప్తి చేసారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రవాసీ ప్రముఖుడు, మాజీ ఎమ్మెల్యే ఈరబత్తిని అనిల్‌తో పాటు గల్ఫ్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు సమస్యలను వివరించారు. సమావేశానికి మంద భీంరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా కృష్ణ ధోనికెని, వంశీ గౌడ్, గుండేళ్ళ నర్సింహా, గుగిళ్ళ రవి గౌడ్, గణెళిశ్, మీర్ ఆయూబ్ అలీ ఖాన్, గడ్డం హరిక, కోటపాటి నర్సింహానాయుడు, చింతలటన ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఖతర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఖర్జూరపు పళ్ళను ఖతర్‌లోని తెలంగాణ ప్రవాసీ సంఘం నాయకుడు ఖాజా నిజామొద్దీన్ అందజేశారు.

# సంక్షేమ పథకాల ప్రధాత సీఎం జగన్‌కు మళ్లీ పట్టం కట్టండి







- **వైసీపీ నేతలు**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

సంక్షేమ పథకాల ప్రధాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దకడబూరు మండలంలోని ముచ్చిగిరిలో గ్రామ సర్పంచ్ హనుమంతు, వైసీపీ నేత నాగప్ప, గంగులపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ, వైసీపీ యంకప్పస్వామి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి, మీ కుటుంబానికి వైసీపీ ప్రభుత్వం ద్వారా మంచి జరిగి ఉంటే జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులకు ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజామున ఇంటి వద్ద తలుపు తట్టి పించన్ అందజేయాలంటే వైసీపీకి ఓటు వేయాలని తెలిపారు. గ్రామాలలో ప్రజల వద్దకే పాలన అందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని సూచించారు. ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం నిండాలంటే మంత్రాలయం నుండి నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని దీవించాలని కోరారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచే రాంపురం రెడ్డి సోదరులకు ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు మోసపు మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. టీడీపీకి ఓటు వేస్తే 2014 గ్రాఫిక్ పాలన మళ్లీ మొదలవుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, సురేష్, కుంటి ఈరన్న, ప్రసాద్, సుధాకర్, లోకయ్య, శాంతిరాజు, గోవిందరెడ్డి, భీరప్ప, దుబ్బన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు కిమ్స్‌లో తొలిసారిగా స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ

- **డయాలసిస్ రోగికి గుండె రక్తనాళాల్లో కాల్షియం పూడిక**
- **రిస్క్ ఉండటంతో పీటీసీఏకు అంగీకరించని ఆస్పత్రులు**
- **అత్యాధునిక చికిత్సతతో సమస్యకు పరిష్కారం**

**కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర) :**

వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటూ, దీర్ఘకాల కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 68 ఏళ్ల వ్యక్తికి గుండెల్లో సమస్య తలెత్తింది. అయితే, ఈ కేసులో రిస్కు ఎక్కువ ఉండటంతో యాంజియోప్లాస్టీ చేసేందుకు కొందరు వైద్యులు అంగీకరించలేదు. అత్యాధునిక పరికరాలతో పాటు అత్యంత నైపుణ్యం ఉన్న వైద్యులు ఉండటంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఈ రోగికి విజయవంతంగా స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ అనే చికిత్స చేసి, స్టెంట్లు వేసి నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మంగళవారం తెలిపారు. “కర్నూలు జిల్లాలోని కొండాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి, 68 ఏళ్ల సత్యనారాయణరాజు దీర్ఘకాల కిడ్నీ వ్యాధి (సీకేడీ)తో బాధపడుతున్నారు. ఆయన వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోంది. ఆయన గుండె కండరాలకు తగినంతగా ఆక్సిజన్‌తో కూడిన రక్తసరఫరా అందకపోవడంతో పాటు విపరీతంగా ఆయాసం వస్తోంది. 2డీ ఎకో చేస్తే గుండె నుంచి రక్తసరఫరా తగ్గిందని తేలింది. దాంతో యాంజియోగ్రామ్ చేసి చూస్తే ఎడమవైపు గుండె రక్తనాళాల్లో కాల్షియం పేరుకుపోయి, రెండు బ్లాక్‌లు ఏర్పడినట్లు తెలిసింది. అయితే, ఈయన కేసులో మూత్రపిండాల వైఫల్యం వల్ల రిస్క్ ఎక్కువ ఉంటుందని వేరే ఆస్పత్రులలో పెర్క్యుటేనియస్ ట్రాన్స్‌లుమినల్ కరోనరీ యాంజియోప్లాస్టీ (పీటీసీఏ) చేయడానికి అంగీకరించలేదు. దాంతో ఆయన కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడకు రాగానే తొలుత డయాలసిస్ చేసి, తర్వాత స్కోరింగ్ బెలూన్ అనే ఒక రకం ప్రత్యేకమైన బెలూన్‌తో ఆయనకు పీటీసీఏ చేశాం. ఈ బెలూన్ ఎడమవైపు గుండె రక్తనాళాల్లో పేరుకున్న కాల్షియంను పూర్తిగా పగలగొట్టింది. దాంతో రెండు డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్లు విజయవంతంగా వేశాం. తద్వారా ఆయన గుండె కండరాలకు రక్తసరఫరా పూర్తిగా పునరుద్ధరించగలిగాం. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో మరో రెండు డయాలసిస్ సెషన్లు అయిన తర్వాత రోగిని డిశ్చార్జి చేశాం. ఈ అత్యాధునిక ప్రక్రియను ఎంప్లాయీస్ హెల్త్ స్కీంలో పూర్తి ఉచితంగా చేయడం గమనార్హం” అని డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ వివరించారు. ఏమిటీ స్కోరింగ్ బెలూన్ యాంజియోప్లాస్టీ: స్కోరింగ్ బెలూన్లలో ప్రత్యేకంగా కాల్షియంను తొలగించడానికి కత్తిరించే టోమ్‌లు లేదా వైర్లు ఉంటాయి. వీటిని ప్రత్యేకంగా కాల్షియం పేరుకున్నప్పుడు లేదా ఫైబ్రోటిక్ లీజన్స్ ఉన్నప్పుడు ఉపయోగించేందుకే రూపొందించారు. ఇవి వాడటం వల్ల పేరుకున్న కాల్షియం పూర్తిగా పగిలిపోయి, అక్కడ స్టెంట్ వేయడం వీలవుతుంది. రోటాబ్లేషన్, ఆర్థెరెక్టమీ లాంటి ప్రొసీజర్ల కంటే ఇది బాగా సులభం, చవకైనది కూడా. అయితే కాల్షియం కొద్దిపాటి నుంచి ఒక మాదిరిగా పేరుకున్నప్పుడు మాత్రమే దీన్ని ఉపయోగించగలం. అది బాగా మందంగా పేరుకుపోతే రోటాబ్లేషన్ లాంటివి చేయాల్సి ఉంటుంది.



# వైద్య పరీక్షల కోసం బయటికి పంపితే సరైన కారణం కెసీట్లో పొందుపరచాలి

- **సూపరింటెండెంట్ డా. వెంకటరంగా రెడ్డి**

**కర్నూలు, ఏప్రిల్ 6(శ్రీచక్ర):**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రిహాల్ లో వివిధ విభాగాల వైద్యులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలోని అన్ని విభాగాల హెచ్ ఓడిలు, బయో మెడికల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో బయో మెడికల్ పరికరాలపై విచారించారు. అనంతరం పరికరాల పనితీరు, రిపేరింగ్ ఉన్న బయో మెడికల్ ఎక్విప్మెంట్ ల గురించి సంబంధించిన వైద్యులు, బయో మెడికల్ సిబ్బందితో ఆరా తీశారు. ఆసుపత్రికి సంబంధించిన బయో మెడికల్ ఎక్విప్మెంట్ పరికరాలు 70 శాతం పనిచేస్తున్నాయని, 20 శాతం మరమత్రులో ఉన్నాయని మిగతా 10 శాతం పనిచేయడంలేదని తెలియజేశారు. ఆసుపత్రిలో ఉన్న బయో మెడికల్ ఎక్విప్మెంట్లో రిపేరిలో ఉన్న పరికరాలు త్వరగా రిపేరి పని పూర్తి పనిచేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఏపీఎంఐడిసి రియేజెంట్స్ లో రీప్లేస్మెంట్ జరుగుతుందా లేదా అని దానిపైన మరియు సిబ్బంది యొక్క పర్యవేక్షణ లోపం ఏమైనా ఉందా అనేదానిపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలు హెచ్చోడిలతో అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్ పై సమీక్ష నిర్వహించి, అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న పలు క్యాషీట్ లను పరిశీలించారు. అనంతరం పేషంట్లకు సంబంధించి ఇన్వెస్టిగేషన్స్ బయటికి పంపకుండా తగు చర్యలు తీసుకోవాలని వారికి పలు చూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సంబంధించిన అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్ ఎవరైనా పంపిస్తే సంబంధించిన విభాగపు సిబ్బంది, హెచ్చోడీలదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆసుపత్రి నుండి ఎవరైనా అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్స్ పంపిస్తే ఎందుకు రాశారు ఎ కారణంతో పంపించారనే దానిపైన కేషీట్ లను పొందుపరచాలని సంబంధించిన హెచ్చోడిలకు తెలిపారు. అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్స్ ను పంపకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధించిన హెచ్చోడిలను తెలిపారు. ఆసుపత్రిలోని దయాగ్నస్టిక్ విభాగంలో అన్ని వైద్య పరికరాలు పనిచేస్తున్నప్పుడు బయట పంపించకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్ఓడీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.ప్రభాకర్ రెడ్డి, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, డా.హరిచరన్, సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, హెచ్చోడీస్, డా.శ్రీనివాసులు, డా.రాధారాణి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాలనగాంజన్, డా.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంతానం కాలేదని యువకుడు ఆత్మహత్య

**పెద్దకడబూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన బోయ కృష్ణ (28) సంతానం కాలేదని మనస్తాపానికి గురై మంగళవారం పురుగు మందు సేవించి ఆత్మహత్యకు చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ తెలిపారు. దొడ్డిమేకల గ్రామానికి చెందిన బోయకృష్ణ గత 5 సంవత్సరాల క్రితం దానమ్మతో వివాహం జరిగింది. అయితే సంతానం లేక పదే పదే భార్యతో గొడువపడేవాడని, మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉండగా బంధువులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# వైసీపీ నుంచి టీడీపీలో చేరిక





**గడివేముల, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడివేముల మండలం బొల్లవరం గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రం బాగుండాలంటే అభివృద్ధికి నాంది పలికే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి. ఈ కార్యక్రమంలో బొల్లవరం గ్రామానికి చెందిన వైసిపి నుండి 10 కుటుంబాలు కొండ రాజు,జల్ల సుంకన్న,గుండ ప్రసాద్,బోయిని సుబ్బా రాయుడు, జళ్ల వెంకటేశ్వర్లు,కొండ రాజు జయమ్మ, జల్లా సావిత్రి,ఉవ్వల నాగేంద్ర,గుండ్ల గాయత్రి, పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, వీరిని చరితమ్మ గారు పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండాలి అంటే బాబు రావాలి





**ఓర్వకల్లు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

పాణ్యం నియోజకవర్గం ఓర్వ కల్ పట్టణానికి చెందిన ,వైసిపి ముఖ్య నాయకులు పాండు, సుధాకర్,సోమశేఖర్, కృష్ణ వెంక టేశ్వర్లు,దివాకర్,అశోక్ తో పాటు 40 కుటుంబాలు మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు ఏసెబు మరియు మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి ఆధ్వర్యం లో టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని గౌరు వెంకటరెడ్డి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి మండల నాయకులు లక్ష్మికాంత రెడ్డి,నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,రామ భూపాల్ రెడ్డి, నవ్యాంధ్ర జేఏసీ చైర్మన్ అయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాటసాని రాంభూపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకే మన ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించ ప్రార్థన...??

**- ఫ్యాన్ గుర్తుకే మన ఓటు...**

**కల్లూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**



లిఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం : సల్కాపురం మరియు గోకులపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు .కాటసాని రాంభూపాల్ రెడ్డి .ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,వేయించి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకుందాం అని చెబుతూ ప్రచారం లో ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సల్కాపురం మరియు గోకులపాడు గ్రామాలలోని మరియు కల్లూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామాయణం లేకపోతే మానవాళికి ఆదర్శం లేదు

- ఘనంగా ముగిసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహం



**కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర) :**

శ్రీమద్రామాయణం లేకపోతే మానవ జాతికి ఆదర్శమే లేదని, మానవునిగా జన్మించి ఎలా ధర్మాచరణ చేయాలో ప్రపంచానికి చూపిన పురుషోత్తముడు శ్రీరాముడని హిందీ ఉపాధ్యాయులు జి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయన ఆచరించినది ప్రతిదీ ధర్మమే నన్నారు. అందుకే మూర్తీభవించిన ధర్మస్వరూపం శ్రీరామచంద్రుడని ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, రాంబొట్ల దేవస్థానం నందు ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏడవ రోజు వారు 'శ్రీ రామాయణం – జగతికి సందేశం' అనే అంశంపై ప్రవచించారు. ప్రవచకులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్పర్సన్ నగరూరు దీప్తి, కార్పోరేటర్లు నగరూరు శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి దినేష్, అర్చకులు గిరిశ్ శర్మ, హిందీ అధ్యాపకులు హెచ్. సీతామహాలక్ష్మి, కృష్ణ కాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీవారి సేవకులు మల్లేశ్, మహాలక్ష్మి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్యకు ఘన స్వాగతం

- మంత్రాలయంలో నిరాశ చెందిన అభిమానులు







**మంత్రాలయం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం టీడీపీ జిల్లా పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో, ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇన్ చార్జ్ లక్ష్మన్న, రాఘవేంద్ర రెడ్డి సోదరులు రఘునాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు నేతృత్వంలో గజ మాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ కోసిగి కి బయలుదేరారు. అంతకు ముందు చిలకలడోణ గ్రామంలో, మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాలకృష్ణ కోసం ఎదురుచూస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అయితే బాలయ్య బాబు వాహనం ఆపకుండా వేగంగా వెళ్ళి పోవటంతో అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు నిరాశ ఎదురైంది. అలాగే బాలకృష్ణ ను చూసేందుకు మంత్రాలయంలోని రాఘవేంద్ర కూడలిలో ఎంతో మంది అభిమానులు, ప్రజలు ఎదురు చూస్తుండగా బాలయ్య కారు ఆపకుండా పోవడంతో నిరాశతో వెనుతిరుగారు.

# రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయం

- బెస్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన కర్నూలు నియోజకవర్గ బెస్తల ఆత్మీయ సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు దూరమయ్యాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 217 జీవోను రద్దు చేస్తామన్నారు. బెస్తల సంక్షేమం, అభివృద్ధి కోసం మంచి విధానాలు అమలు చేస్తామని తెలిపారు. కర్నూల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అన్ని విధాలా మేలు చేస్తానని చెప్పారు. ప్రధానంగా త్రాగునీటి సమస్యను ఐదేళ్లలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని తాను రూపొందించిన 6 గ్యారెంటీలు ఐదేళ్లలో పూర్తిచేస్తానన్నారు. ప్రజలందరూ తప్పకుండా టిడిపికి ఓటు వేసి గెలిపించాలని టి.జి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, టిడిపి నాయకులు చేపల రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుభాష్ చంద్రబోస్, ఫిషరీస్ స్టేట్ మాజీ డైరెక్టర్ నవీన్ కుమార్, జగన్, ముని, విజయ్, అర్జున్, పవన్, రాము, అశోక్, భాస్కర్, మునెమ్మ, వెంకటేశ్వర్లు, మధు, నర్సప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. బెస్తల ఆత్మీయ సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నగర అధ్యక్షులు కొతిమీర వెంకటేష్, వైసీపీ నేత జలగరి ఆనంద్‌లు వారి బృందాలతో కలిసి టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కష్టపడాలని వారితో చెప్పారు.

## టీడీపీని నమ్మితే ప్రజలకు మంచి భవిష్యత్ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్





- 1వ వార్డు పెద్ద మార్కెట్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం

**కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మంగళవారం రాత్రి నగరంలో 1వ వార్డు పెద్ద మార్కెట్ ప్రాంతంలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలిసి రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో కర్నూలులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు సమస్యలు చెప్పి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించలేని నాయకులు ఇక అభివృద్ధి ఏం చేస్తారని ప్రశ్నించారు. యువత భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ ఐదేళ్లలో కరెంట్ బిల్లులు రెట్టింపు అయ్యాయని, గ్యాస్ ధరలు పెరిగాయని, నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్ని అంటాయన్నారు. తమ పార్టీ అధికారంలో వచ్చాక ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులకు తప్పకుండా పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కర్నూలు బతకాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బీజేపీతో పొత్తు ఉన్నందుకు ముస్లింలు ఎవరు ఆందోళన చెందవద్దని చెప్పారు. తనను నమ్ముకున్న ప్రజలందరిని ఇబ్బందుల్లేకుండా చూసుకుంటానని భరత్ హామీ ఇచ్చారు. మైనార్టీల రిజర్వేషన్లు తీసేస్తారని వైసీపీ నేతల దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఆరు గ్యారెంటీలు ఐదేళ్లలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకే వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, కార్పొరేటర్ లతీఫ్, టీడీపీ నేతలు ఆనంద్, హామీద్, రమీజ్ బాషా, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, టిడిపి నేతలు, కలీమ్, బాలు, కిరణ్, సాయి, ఆయాత్ బి, ఆనంద్, అశోక్, వినేశ్, ఆనంద్, అరవింద్, యోగేష్, అబ్బాస్, బుజ్జి కార్తిక్, నరసింహ, ప్రేమ్, ప్రభాకర్, నవీన్, భరత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సైకో పోవాలి.. కూటమి రావాలి..





- కోసిగి స్వర్ణాంధ్ర సాధికార యాత్రలో.. బాలయ్య
- పసుపు తమ్ముళ్ళతో కిటకిటలాడిన కోసిగి

**మంత్రాలయం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

సైకో జగన్ పోవాలి కూటమి రావాలని హిందుపురం ఎమ్మెల్యే, నట సింహ హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు. స్వర్ణాంధ్ర సాధికార యాత్ర లో భాగంగా మంగళవారం సాయంత్రం మంత్రాలయం మీదుగా బాలకృష్ణ కోసిగి చేరుకున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో, టీడీపీ ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం ఉమ్మడి టీడీపీ అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన సభి బాలయ్య బాబు మాట్లాడుతూ, అధికారంలోకి రానున్నది తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రాలయం నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. నందమూరి తారక రామారావు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో కంపెనీలు తీసుకు వస్తే, జగన్మోహన్ రెడ్డి పాలనలో కంపెనీలు రాకపోగా రాష్ట్రం అప్పులు పాలైందని, యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని అన్నారు. మన తెలుగు దేశం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్, బీజేపీ కూటమి తో విజయ కేతనం ఎగరవేయ బోతున్నామన్నారు. జిల్లాలో ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు తో పాటు మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాలయ్య సినీ డైలాగులు అభిమానులను, టిడిపి నాయకులను, కార్యకర్తలను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాలకృష్ణను చూసేందుకు భారీ ఎత్తున అభిమానులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్ చార్జ్ లక్ష్మన్న, టీడీపీ నాయకులు కోసిగి ముత్తరెడ్డి, పల్లపాడు రామిరెడ్డి, కౌతాళం చూడి ఉలింగయ్య, సురేష్ నాయుడు, మాధవరం అమరనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరులో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సేవలు

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర):**



ప్రొద్దుటూరు లో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సేవలను హైదరాబాద్ గ్లెవీగల్స్ (గ్లోబల్) హాస్పిటల్ వారు అందిస్తున్నారని ప్రొద్దుటూరు వైద్యులు హరీష్ కుమార్, గ్లెవీగల్స్ (గ్లోబల్) హాస్పిటల్ వైద్యులు చందన్ కుమార్, రాజగోపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక కాత్యా నర్సింగ్ హోం నందు వారు మాట్లాడుతూ ప్రతి నెల 3వ సోమవారం లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సేవలను స్థానిక కాత్యా నర్సింగ్ హోం లో అందిస్తున్నామని వివరించారు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వలన ప్రమాదం ఏమీ వుండదని తెలిపారు. లివర్ డొనేట్ చేసిన వ్యక్తి విటమిన్ టాబ్లెట్ లతో ఆరోగ్యం గా వుంటారని, అదేవిధంగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసుకున్న వ్యక్తి చికిత్స తీసికొని ఆరోగ్యంగా వుండవచ్చని వివరించారు. దీని వలన ఇబ్బందులు వుండవని, ఎవరూ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడరాదని సూచించారు. అనంతరం ప్రొద్దుటూరు నుండి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసుకున్న సుబ్బారెడ్డి, కరీం వారి అనుభవాలను తెలిపారు.

## గంటా రమణయ్య సేవలు అభినందనీయం

- గంగసాని హుస్సేన్ రెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి.





**పామూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, పేదలకు అండగా నిలవడం, వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం గంటా రమణయ్యకు వెన్నతో పెట్టిన విద్యని వైసీపీ కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి, ప్రకాశం జిల్లా యువజన విభాగం కార్యదర్శి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి లు అన్నారు.

**వైసీపీ కార్యాలయానికి ఎల్ఈడి టీవీని బహుకరించిన గంటా**

మంగళవారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయానికి 55 అంగుళాల ఎల్ఈడి కలర్ టీవీని ఆయన బహుకరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గంటా రమణయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని, రానున్న ఎన్నికల్లో వైసిపి విజయంలో గంటా కీలకపాత్ర పోషించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ భగవంతుడు మనకిచ్చిన అవకాశాలను సద్వినియోగపరచుకుంటూ, సమాజానికి మేలు చేయాలని, అన్నార్తులను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పామూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సోదర సోదరీమణులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, వారి కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అవతార పురుషుడిగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన దైవంగా ఎందరికో ఇలవేల్పుగా నిత్య నీరాజనాలు అందుకున్న శ్రీరామచంద్ర ప్రభువు పేరున అవతరించిన ప్రధానమైన పండుగ చైత్ర శుద్ధ నవమి శ్రీరామనవమి అని, శ్రీరామనవమి రోజున సీతారామ కళ్యాణాన్ని ఎంతో ఆనందంగా జరుపుకోవటానికి ముఖ్య కారణం ఈ కళ్యాణం జగత్ కళ్యాణం అని, సీతారాములు లోకంలో ధర్మానికి ప్రతీకలు, సీతారామ కళ్యాణం తో లోకమంతా ధర్మమనే మూల స్తంభం ఆధారంగా నిలిచి ఉంటుందని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## మీడియా సెల్ ప్రారంభం

**ఒంగోలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**



జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను, సమాచారాన్ని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు తెలియచేసేలా మీడియా సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని రికార్డ్ భవనంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెల్ ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీ దినేష్ కుమార్ ప్రారంచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ, గత నెల మార్చి 16 వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన సమయం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రావడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను, సమాచారాన్ని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రజలకు, రాజకీయ పక్షాలకు తెలియ చేసేలా, మీడియా సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మీడియా సెల్ ద్వారా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో జరుగుచున్న పూర్తి సమాచారాన్ని మీడియాకు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్ల లో చైతన్యం తీసుకుని రావడం కోసం, పోలింగ్ శాతాన్ని పెంచడం కోసం అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి జిల్లాలో స్వీప్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఓటర్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ మీడియా సెల్ లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కూడా పనిచేస్తుందని, ఈ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ముందస్తు అనుమతులు ఇవ్వడం తో పాటు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చే పెయిడ్ న్యూస్ ను పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కి 17 దరకాస్తులు రాగా నిబంధనల మేరకు 10 దరఖాస్తులను అనుమతించడం జరిగిందని, 7 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, డిఐపిఆర్ఓ గ్రేస్ లినోర, డిపిఆర్ఒ రమేష్, డివిజనల్ పిఆర్ఓ దుర్గాప్రసాద్ రావు, ఎంసిఎంసి సభ్యులు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముల్లంగి రవీంద్ర రెడ్డి, బాకా బ్రదర్స్ ఆధ్వర్యంలో సుదర్శన యాగం



**పామూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ఒంగోలు మంగమూరు రోడ్లో వెలసియున్న హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా సుదర్శన యాగంజరిగింది. వైఖాన సాగమ పండిట్ శ్రీమాన్ డాక్టర్ పరంకుశం కేశవాచార్యులు పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవోపేతంగా జరిపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి దంపతులుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని పాడిపంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని మన రాష్ట్రానికి జగనన్న ప్రభుత్వ రావాలని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ఆయన వేడుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి,బాకా శివారెడ్డి, బాకా రమేష్ రెడ్డి,సీసీకేఆర్ లక్ష్మణ్ కుమార్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు.

## 9వ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం



- నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర):**

టిడిపి గెలుపుతోనే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మునిసిపాలిటి పరిధిలోని 9వవార్డు నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, రాష్ట్ర కార్యనిర్వహణాకార్యదర్శి సానా విజయభాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, జనసేన నాయకులు మురళి, జిలాన్, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా, గఫార్ , మహమ్మద్ రఫీక్, ముస్తఫా, అబ్దుల్ వహాబ్, కోగటం నాయబ్ రసూల్, జావీద్, గౌస్ పీర్, నజీర్ అహమ్మద్, వెలవల్లి ఖాదిర్, అబ్దుల్ రఫీక్, వహాబ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల సత్తా ఏంటో నాయకులకు తెలియాలి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర):**

బీసీల సత్తా ఏంటో ప్రతి ఒక్క నాయకునికి తెలియాలని టిడిపి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రిషి అపార్ట్మెంట్ వద్ద నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అధిక శాతం బిసిలే వున్నారని, కావున వారంతా ఒక ఓటు కూడా మారకుండా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులైన నంద్యాల వరదరాజులరెడ్డి, చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ వారు ఇచ్చే పథకాలు ఎన్టీఆర్ హయాం నుండే వున్నాయని, వాటికే పేర్లు మార్చి అమలు చేస్తున్నారని తెలిపారు. కావున బిసిలు టిడిపిని గెలిపించాలని కోరారు.

## పేద ప్రజల మద్దతు వైసీపీకే



- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర):**

పేద ప్రజల మద్దతు వైసీపీకే నని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం 53వ రోజు ఎన్నికల ప్రచారం రామేశ్వరంలో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డితో కలిసి నిర్వహించారు. 27 వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వారికి ఘన సత్కారం తో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు తనకు జన్మనిస్తే, రామేశ్వరం ప్రజలు రాజకీయ జన్మనిచ్చారని, ఇక్కడే మగ్గాల శబ్దాలలోనే తాను జన్మించానని, ఇక్కడి ప్రజలతోనే సహవాసం చేశానని, బాల్యమంతా ఇక్కడే గడిపానని, ఇక్కడి ప్రజల స్థితిగతులు తెలిసిన వాడిని, వారి ప్రేమాభిమానాలు పొందిన వాడినని వివరించారు. వార్డులోని ప్రతి గడప తొక్కి ఫ్యాను గుర్తుపై వేసి వైసీపీ నాయకులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు మరియు క్రియాశీలక కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండాపురం మండలంలో వైసీపీకి భారీ షాక్..!





- మండల నాయకత్వంలో వెంకట రంగాపురంలో అదరగొట్టిన అల్లిక మధు..!
- ఎస్.కె నాయబ్ రసూల్ సారథ్యంలో 200 కుటుంబాలు ముస్లిం మైనార్టీ సోదరులు టిడిపిలో చేరిక,
- తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించిన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి నాయుడు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేష్ జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య మరియు మండల నాయకత్వంలో గరిమేన పెంట పంచాయతీ వెంకట రంగాపురం గ్రామం నుండి సీనియర్ నాయకులు అల్లిక మధు ఆధ్వర్యంలో ఎస్.కె నాయబ్ రసూల్ సారథ్యంలో సుమారు 200 కుటుంబాల ముస్లిం మైనార్టీ సోదరి సోదరీమణులు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ముందుగా అల్లిక మధు ఆధ్వర్యంలో వెంకట రంగాపురం పోలిమేర నుండి వెంకట రంగాపురం గ్రామంలోనికి భారీగా స్వాగతం పలికారు. బాణా సంచాలు, కాలుస్తూ మంగళ వాయిద్యాలు, అశ్వమేధంపై కాకర్ల సురేష్ ను స్వారీ చేపిస్తూ పూల వర్షం కురిపిస్తూ, జై జై ధ్యానాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు కి మద్దతు తెలుపుతూ గ్రామం మొత్తం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, నేను పాటుపడతానని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వస్తే సూపర్ సిక్స్ పథకాలు అందుతాయి అన్నారు. కాకర్ల ట్రస్ట్ ద్వారా 16 సంక్షేమ పథకాలను అమలు చేశానని, అధికారం ఉంటే మరెన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు. కనుక అపర భగీరథుడైన నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అదేవిధంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

**వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరిన వారు..**

పి ఖాదర్ బాషా పి ఇమ్రాన్ పి ఖాజావలి ఎస్ కె మస్తాన్ వల్లి ఎస్ కె రఫీ షేక్ రహీం షేక్ రంతుల్లా షేక్ సలీం షేక్ అసాన్ షేక్ మస్తాన్ షేక్ నాయక్ షేక్ ఆశిక్ షేక్ సోను సయ్యద్ షరీఫ్ సయ్యద్ రహీం షేక్ ముస్రాఫ్ షేక్ మహమ్మద్ షేక్ ముజాహిద్ పి షరీఫ్ సులేమాన్ షేక్ పి షరీఫ్ జమీర్ షేక్ షేక్ సులేమాన్ సయ్యద్ రసూల్ సయ్యద్ జబ్బర్ షేక్ రబ్బాని షేక్ రిజ్వాన్ షేక్ ఖాజా ముయుద్దీన్ షేక్ నాయబ్ రసూల్ షేక్ నజీర్ షేక్ రహీం షేక్ అజీజ్ అబ్దుల్ కలమ్ షేక్ బుజ్జి షేక్ రసూల్ జి ఇబ్రహీం జి రహీం షేక్ ఖాజావలి పి ఖాజావలి పి రహీం పి గౌస్ ఎస్.కె ముజాహిద్ ఎస్ కే బాబు పి ఖాజావలి ఎస్.కె డాక్టర్ మస్తాన్ వి నాయబ్ జి జానీ జి ఫారూఖ్ జి గఫూర్ పి గఫూర్ ఎస్ కే ఖాదర్ భాషా ఎస్ కే పి షబ్బీర్ సయ్యద్ నాగూర్ వలి షేక్ మునీర్ షేక్ మస్తాన్ షేక్ ఎమ్ నాయబ్ రసూల్ షేక్ నాయబ్ రసూల్ షేక్ షాహిద్ షేక్ అజీజ్ షేక్ షహీర్ షేక్ ఖాజా హుస్సేన్ షేక్ ఖాజా మస్తాన్ షేక్ రషీద్ షేక్ అబ్దుల్ షేక్ ఖాజా రంతుల్లా షేక్ మస్తాన్ ఎస్ కే నజీర్ ఆటో షేక్ సల్మాన్ షేక్ ఫిరోజ్ ఎస్ కే ఆఫీస్ షేక్ అనీఫ్ షేక్ అమీర్ షేక్ షరీఫ్ షేక్ అస్లాం ఎస్ కే వి ఆసిఫ్ ఎస్.కె అబ్బాస్ ఎస్ కె సులేమాన్ షేక్ తాహీర్ షేక్ షరీఫ్ జి కాజాముద్దీన్ షేక్ షరీఫ్ షేక్ అల్లాముద్దీన్ షేక్ అస్లూమ్ షాప్ పి అబ్దుల్ షాప్ ఫయాజ్ ఎస్.కె షేక్ జానీ షేక్ షాహీర్ షేక్ జావీద్ షేక్ జల్లావుద్దీన్ షేక్ జల్లా సాహెబ్ షేక్ విలిబ్బా వి కాజా రంతుల్లా వి నాయక్ షేక్ షాజవుద్దీన్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మల్లె శ్రీను పి చిన్న సుబ్బయ్య పి వరమ్మ వేమలపాటి వెంగయ్య పి ఆదెమ్మ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి కాకర్ల సునీల్ తలప నేని లక్ష్మీనారాయణ బొట్లగుంట హరిబాబు పోలినేని చంద్రబాబు కుంకుమ మోహన్ రావు పోలినేని రమేష్ పామూరు తిరుపతిరెడ్డి పదార్ల తిమోతి బద్దిపూడి మాచర్ల లింగాల లక్ష్మారెడ్డి గద్దె రామకృష్ణ జనసేన అధ్యక్షులు ఆకుల వెంకట్ బిజెపి అధ్యక్షులు మల్లికార్జున సిహెచ్ అబ్బాయి నాయుడు చెంచు నాయుడు నర్రా నారాయణ ఎడ్ల నరసింహారావు యూనిట్ ఇంచార్జ్ బొడ్డేపల్లి రామయ్య సుబ్బారావు రంగారావు వెంకటేశ్వర్లు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం కుటుంబ సభ్యులు ప్రమాదంలో మృతి చెందడం పట్ల కాకర్ల సురేష్ దిగ్భాంతి..,!

- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్..!

**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

జలదంకి మండలం చామాదల దళిత వాడకు చెందిన తెలుగుదేశం నాయకులు దావులూరి శ్రీనివాసులు లక్ష్మమ్మ దంపతులు వారి కోడలు మనవడు మరియు వారి కుటుంబ సభ్యురాలు ఐదు మంది కావలి సమీపంలోని ముంగమూరు తోటల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జలదంకి మండల నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ దిగ్భ్రాంతి చెందారు. ప్రమాదం ఎలా జరిగింది అని తెలుసుకున్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని నాయకులకు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఇలాంటి ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు.

## కాకర్ల, వేమిరెడ్డిల గెలుపునకు సహకరించండి

- సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన



**ఉదయగిరి/సీతారామపురం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నెల్లూరు లోక్సభ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుకునకు ప్రజలు సహకరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని నెల్లూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, ఉదయగిరి తాలూకా వడ్డెర సంఘం అధ్యక్షులు తురక వెంకటేశ్వర్లు ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మంగళవారం బసినేనిపల్లి పంచాయతీ పరిధిలోని సంజీవరెడ్డి నగర్, కొయ్యలపాడు, హరిజనవాడ ప్రాంతాల్లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చెన్న కేశవులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు రెడ్డి,కలివేల జ్యోతి,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జాషువ, బసినేనిపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు బద్వేలు రమణారెడ్డి, నియోజకవర్గం జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు బోగినేని కాశీరావు,బూత్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి,విజయ్, సుబ్బారెడ్డి, తెలుగు యవత నాయకులు ప్రవీణ్ శ్రీను, కిరణ్, అశోక్, బిజెపి, టిడిపి, జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురంలో అర్ధరాత్రి దొంగల హల్‌చల్

- పది పైగా ద్విచక్ర వాహనాల నుంచిపెట్రోల్ చోరీ
- లబోదిబో మంటున్న వాహనదారులు



**సైదాపురం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

సైదాపురంలోని పలు ఇళ్ల వద్ద పార్క్ చేసియున్న ద్విచక్ర వాహనాల నుంచి,సోమవారం నాడు అర్ధరాత్రి దొంగలు ద్విచక్ర వాహనాల నుంచి లీటర్ల కొద్దీ పెట్రోల్ ను, దొంగతనం చేయడం జరిగిందని, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా మండల కేంద్రమైన సైదాపురంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో, ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ముందురోజు లీటర్ల కొద్దీ పట్టించిన పెట్రోల్ మాయం కావడంతో, భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ పైపును సైతం కత్తిరించి, పెట్రోల్ ను, దొంగిలించారని, ఈ రోజు పెట్రోల్, రేపు వాహనాలు సైతం చోరీకి, గురైతే మా పరిస్థితి ఏంటని స్థానికులు మరియు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.రాత్రిళ్ళు దొంగలు సంచారిస్తున్నారని ఇటువంటి వారిని గుర్తించి, పట్టుకుని, మరల ఇటువంటివి జరగకుండా చూడాలని వాహనదారులు, స్థానికులు పోలీసులను కోరుచున్నామని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఎటువంటి సమాచారం లేదని,ఏది ఏమైనప్పటికి ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా పోలీసులు రాత్రిళ్ళు గస్తీ నిర్వహించి, నిఘా ఏర్పాటు చేయాలనీ, పలువురు స్థానికులు వాహనదారులు కోరుకుంటున్నారు.

## చిన్నవెంకన్న హుండీ ఆదాయం

**శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.61 కోట్లు**



**ద్వారకాతిరుమల. ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో మంగళవారం కట్టుదిట్టమైన భద్రతల నడుమ జరిగింది. ఈ లెక్కింపులో చిన్నవెంకన్నకు విశేష ఆదాయం సమకూరింది. గడచిన 17 రోజులకు గాను నగదు రూపేణా స్వామివారికి రూ. 1,61,39,054 ల ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు తెలిపారు. అలాగే కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 229 గ్రాముల బంగారం, 4.465కేజీల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. అదేవిధంగా లెక్కింపులోకి రాని రద్దైన పాత రూ.2000, రూ.1,000, రూ.500 ల నోట్లు ద్వారా రూ.44,000 లు లభించినట్టు చెప్పారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రైవర్లకు.. అండగా ఉంటా

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి






**తాడేపల్లిగూడెం. ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్లకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద మంగళవారం తాడేపల్లిగూడెంకు చెందిన 400 మంది ఆటో డ్రైవర్లు బొలిశెట్టి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక డ్రైవర్ కొడుకు నేనని తనకు మోటర్ ఫీల్డ్ లో ఉన్న కష్టాలు తెలుసు అని పేర్కొన్నారు. అధికారంలోకి రాబోయేది కోటమేనని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాను తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణం, పెంటపాడు తాడేపల్లిగూడెం మండలాల యూనియన్ల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కూటమి గెలుపునకు కృషి చేస్తాం





- చిర్రి బాలరాజుకు పూర్తి సహకారం ప్రకటించిన పోలవరం టీడీపీ ఇంచార్జి బొరగం శ్రీనివాస్
- టికెట్ ప్రయత్నాలు మానేసి, విబేధాలు పక్కనపెట్టి కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపుకు కృషి చేస్తానని క్లారిటీ
- ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు సమక్షంలో మీడియాతో మాట్లాడిన నేతలు
- బొరగం శ్రీనివాస్ గారి ప్రకటనతో టీడీపీ శ్రేణుల్లో తొలగిపోయిన సందేహాలు
- ఇక పోలవరం ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు , ఏలూరు ఎంపీగా టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్ గెలుపు ఖరరైనట్లేనని కూటమి నేతల ధీమా

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ. పోలవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిర్రి బాలరాజు, ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ పోటీ చేస్తారని వారు స్పష్టం చేశారు . విభేదాలను పక్కనపెట్టి కూటమి గెలుపునకై మూడు పార్టీలు సమీష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలందరూ వారి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని పోలవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు, ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏటువంటి పక్షపాతాలు గానీ విభేదాలు గానీ లేకుండా కూటమి అభ్యర్థికి మేమందరము అండగా ఉండి వారి గెలుపుకై పూర్తి సహకారము అందిస్తామని వారు తెలిపారు.

# గొల్లపాలెంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సుభాష్‌కు ఘన స్వాగతం !





- జనసేన నాయకులను కలిసిన మద్దత్తు కోరిన సుభాష్
- సుభాష్‌కు మద్దత్తు పలికిన జనసేన నాయకులు

**కాజులూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

గొల్లపాలెంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ కు ఘన స్వాగతం లభించింది. కాజులూరు మండలం గొల్లపాలెంలో జనసేన నాయకులు గొల్లపల్లి చిన్నా నివాసంలో మంగళవారం టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ జనసేన నాయకులను కలిశారు. తణుకువాడ ,శలపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గొల్లపాలెం మీదుగా వెళ్తూ ఉదయం జనసేన నాయకులను కలిసి పార్టీకి మద్దతు ఇవ్వాలని సుభాష్ కోరారు. అంతకు ముందు సుభాష్‌కు గొల్లపాలెం ఆర్టోస్ చిన్నా ఇంటివద్ద ఆయనకు జనసేన నాయకులు ఘనస్వాతగం పలికారు. అనంరతం సుభాష్‌ను వారంతా సత్కరించారు. దీంతో సుభాష్ కు జనసేన పార్టీతరపున తమ మద్దతు పూర్తిగా ఉంటుందని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. దీంతా సుభాష్ కొంతసేపు జనసేన నాయకులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో ఎరుబండి నాని, శేఖా శ్రీరామ్, దూడల వాసు,ఆటో నాగార్జున, పోలిశెట్టి దుర్గానాగు, పోలిశెట్టి సత్యం,ఆకుల సాయి తదితరులు సుభాష్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలుతో ప్రతీ కుటుంబానికి చేయూత!





- రామచంద్రపురం ఎన్డీయే కూటమి అభ్యర్థి సుభాష్.
- శెలపాక దళిత కాలనీలో సుభాష్ కు పూలతో బాటవేసి నడిపించి ఘన స్వాగతం.
- అడుగడుగునా నీరాజనాలు పలికి హారతులిచ్చి స్వాగతం పలికిన మహిళలు.

**కాజులూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రతీ కుటుంబానికి చేయూత నిస్తాదని ఆపథకాలు ఇప్పటికే ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని రామచంద్రపురం నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ అన్నారు. మంగళ వారం కాజులూరు మండలం తనుకువాడ,శెలపాక, దేగలపే గ్రామాల్లో టిడిపి, జనసేన,బిజెపి శ్రేణులతో కూటమి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ తనకు రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రతీ వస్తువు పై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై తన ఐదేళ్ళ పాలనలో పను భారం మోపారని ఆరోపించారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ ఐదు లక్షలకు వర్తింపజేస్తే జగన్ రెడ్డి మూడు లక్షలకు కోత పెట్టి మోసం చేశారన్నారు. ఆ మూడు లక్షలు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తుందని, అది జగన్ ఇచ్చింది కాదన్నారు. ఉచితంగా ఇల్లు ఇస్తామని మాట తప్పి ఓటిఎస్ పేరుతో ఒక్కో మహిళ నుండి10వేల నుండి 30 వేలు వసూలు చేశారన్నారు. ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్ ప్రజలను అప్పుల పాలు చేశారన్నారు. టీడీపి హయంలో కట్టించిన టిడ్కో ఇల్లు చాలా ప్రాంతాలలో ప్రజలకు ఇవ్వలేదన్నారు. చంద్రన్న అధికారం లోకి వచ్చి ఉంటే మొదటి ఏడాది నుండి మూడు వేల పింఛను ఇచ్చేవారని వాయిదాల వల్ల ఒక్కో తాత అవ్వా సుమారు రూ. 30వేలు నష్టపోయరన్నారు. డ్వాక్రా రుణా మాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటి మంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ 20 వేలు లబ్ధి పొందరాన్నారు. జగన్ పాలనలో ఒక్కో మహిళ పొందిన లబ్ధి రూ.15 వేలకు తగ్గిందన్నారు. మద్యం రేట్లు మూడు రేట్లు పెంచి నాసి రకం మద్యం అమ్ముతున్నారని అన్నారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మంగళ్యాలు మంటగల్పుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమమే కాకుండా యువతకు బంగారు భవిష్యత్తు వస్తుందన్నారు. ఈసందర్భంగా శెలపాక దళిత కాలనీలో సుభాష్ కు పూలతో బాటవేసి నడిపించి ఘన స్వాగతం పలికారు. దీంతో గ్రామంలో మహిళలు బారీగా తరలివచ్చి పూలమాలలు వేసో అడుగడుగునా నీరాజనాలు పలికి హారతులిచ్చి నుదుట కుంకుమ దిద్ది ఘనంగా తీన్మార్ డప్పు వాయిద్యాలుతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నేత చంద్రు వీర్రాజు చౌదరి,తోక కృష్ణ, గుబ్బల ఏసురాజు,మంజేరు సొసైటీ అద్యక్షులు గండి కిషోర్, మేడిశెట్టి శేషారావు, గుండా చక్రం,మండల బిజేపి అద్యక్షులు సలాది వీరబాబు ,బొండా వెంకన్న ,కూనపరెడ్డి శివకృష్ణ, సత్యనారాయణ, దళిత నేత పి.బీమారావు, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా అరికట్టేందుకు అందరి సహకారం అవసరం




**జీలుగుమిల్లి, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెంలో ఆంధ్ర - తెలంగాణ సరిహద్దు చెకోపోస్టు వద్ద ఇరు రాష్ట్రాల ఎస్ఈబీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం పలు విషయాలు పై చర్చించారు. ఎన్నికల నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల ఎస్ఈబీ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో మద్యం అక్రమ రవాణా అలాగే నగదు అక్రమ రవాణాను అరికట్టడానికి పరస్పర సహకారం అవసరమని భద్రాచలం ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పి.కారంచంద్ అన్నారు. 50 వెలకు పైబడిన ఏటువండి ఆధారాలు లేని నగదును సీజ్ చేయడం జరుగుతుందని అలాగే పరిమితికి మించిన ఒకటే రకపు వస్తువులు దొరికిన వాటిని కూడా సీజ్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు అలాగే రెండు రాష్ట్రాలలోనూ ఎలెక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు అని వారు తెలిపారు. ప్రజలందరు ఈ తనిఖీలకు వారి సహకారం అందించాలని వారు కోరారు.

## రావిపాడులో జగన్‌కు జన నీరాజనం



**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పెంటపాడు మండలం రావిపాడు లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జనం బ్రహ్మరథం పట్టారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర మంగళవారం రాత్రి 9:30 గంటలకు రావిపాడు గ్రామానికి చేరుకుంది. గ్రామంలో దారి పొడవునా ప్రజలు బారులు తీరి ఘన స్వాగతం పలికారు. బస్సులో నుంచి సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేశారు. ఆయన ప్రక్కనే కూర్చున్న నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ లు ప్రజలకు అభివాదం చేశారు. మహిళలు, వృద్ధులు, యువతి యువకులు ఇలా గ్రామస్తులంతా తరలి రావడంతో సీఎం జగన్ బస్సు పైకి ఎక్కి రెండు చేతులు జోడించి అభివాదం చేశారు. ఆయనతోపాటు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఉమా బాల, కొట్టు సత్యనారాయణ కూడా బస్సు పైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ బస్సు క్రిందకు దిగారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా బస్సు దిగి బస్సు మెట్లుపై కూర్చొని గ్రామస్తులతో మమేకమయ్యారు. పలువురు నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. చిన్నారిని దగ్గరకు తీసుకుని ముద్దాడారు. సీఎం జగన్ బస్సు దిగి రావడంతో ప్రజల ఆనందానికి అవధులు లేవు. జనంతో మమేకమవడంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు. యువకులు అయితే జగన్ కు జేజేలు కొట్టారు. సెల్ ఫోన్లలో చిత్రీకరించి తమ అభిమానాన్ని చాటారు. తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ముదునూరు అరుంధతి పేట, చింతపల్లి, రావిపాడు మీదుగా వెంకయ్య కాలువ వద్ద మేమంతా సిద్ధం బస్సు యాత్ర జాతీయ రహదారి మీదుగా తణుకు నియోజకవర్గం లోకి ప్రవేశించింది. ముల్లమ్మ గుడి వద్ద జగనన్న కాలనీ కి వెళ్లేందుకు వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. జనం ఉన్న ప్రతి చోట బస్సును ఆపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమయ్యారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్ అవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మంచి జోష్ నింపింది.

## మూలపేట గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమం

**పిఠాపురం/యు.కొత్తపల్లి, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**




కాకినాడ జిల్లా, యు. కొత్తపల్లి మండలం, మూలపేట గ్రామంలో, పాత వాడపేట నందు, ఈరోజు అనగా మంగళవారం క్రమబద్ధమైన ఓటర్ల విద్య, మరియు ఎన్నికల భాగస్వామ్యం ,నైతిక విలువలతో కూడిన ఓటింగ్ వైపే పయనించేలా, ఓటర్లను చైతన్య పరచడం, మరియు భాగస్వామ్యం చేయడం అనే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం యందు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ,మరియు గ్రామ పెద్దలు మహిళలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కోట మండలంలో భారీగా వైసీపి ప్రచారం

**కోట, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారంను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని కొత్తపట్నం, వావిళ్లదొరువు,గోవిందపల్లి పాళెం,గోవిందపాలెం, సిద్ధవరం,ఉత్తమనెల్లూరు, కర్లపూడి,ఉచ్చూరువారి పాళెం,అల్లంపాడు, వంజివాక, దైవలాదిబ్బ, దొరువుకట్ట, తదితర గ్రామాల్లో గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ. మురళి,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర సీ ఈ సీ సభ్యులు కొడవలూరు ధనంజయ రెడ్డి,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి లకు గ్రామాల్లోని ప్రజలు హారతిలు,బాణా చంచా,పూలమాలలు, తప్పెట్లు తాళాలుతో ఆహ్వానం పలికారు. అడుగడుగునా నాయకులుకు పూలవర్షంతో నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు డివిజన్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ. మురళి అన్నను గెలిపించడానికి కృషి చేస్తే ఈ ప్రాంతాలు అన్నీ అభివృద్ధి ఉంటుందన్నారు. అనంతరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ. మురళి మాట్లాడుతూ సేవాభావం కలిగిన వ్యక్తి ని ప్రతిఒక్కరూ నన్ను గెలిపించి గూడూరు ఎమ్మెల్యే గా చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్,పాదర్తి రాధాకృష్ణారెడ్డి, చిల్లకూరు. సాయి ప్రసాద్ రెడ్డి,సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి,సిద్ధవరం సర్పంచ్ సుజాత,ఇంగిలాల రామయ్య,యర్రటపల్లి. మధుసూదన్ రెడ్డి, దువ్వూరు. రమణా రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి, శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు,వైసీపీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిఅభ్యర్థుల విజయం తధ్యం తీగలచంద్రశేఖర్ రావు

**గూడూరు రూరల్, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**





గ్రామాల్లో ఎక్కడ కూడా కానరాని అభివృద్ధి. జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఉమ్మడి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు మండలంలోని కాంద్ర గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలిసి షణ్ముఖవ్యూహం, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్డీఏ అభ్యర్థులైన గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి ఎంపీ అభ్యర్థి గా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు వైసీపీ ప్రభుత్వం పరిష్కారం చూపించలేదని, గడచిన ఐదు ఏళ్ళల్లో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయిందన్నారు. ఎన్డిఏ కూటమి మహిళలు కోసమే ప్రత్యేకంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిందని,జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునిల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి నాయకులు పాలిచెర్ల భాస్కర్, నవీన్ రాజు, జగదీష్ రాజు, దశ్యంత్ రాజు, మణి, మోహన్ రాజు, భూపతి రాజు, నవీన్ శ్రీనాథ్, పెంచలయ్య, దావుద్, శ్రీను, బాలు, ప్రభాకర్, వెంకటేష్, మహేష్, రఫీ పాల్గొన్నారు.

# టీడీపీ గెలిస్తే గూడూరును నెల్లూరులో కలిపేస్తాం

- **తొలి సంతకం డీఎస్సీ పైనే**
- **ప్రయివేటు ఉద్యోగులకూ హెల్త్ కార్డుల మంజూరు**
- **వలస పక్షులను నమ్మకండి**
- **ఓడినా.. గెలిచినా.. గూడూరులోనే ఉంటా..**
- **ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సులో మాజీ ఎమ్మెల్యే వెల్లడి**

**గూడూరు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) :**



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరును యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే కలిపేస్తామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాలులో అపస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే గూడూరును తిరుపతి జిల్లా నుండి వేరుచేసి నెల్లూరులోనే కలిపేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు ఉపాధ్యాయులకూ హెల్త్ కార్డుల మంజూరు చేస్తామన్నారు. సీపీఎస్ పై అసెంబ్లీలో గళం విప్పిన ఒకే ఒక్క ఎమ్మెల్యేనన్నారు. ప్రయివేటు ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఓడినా గెలిచినా గూడూరులో ఉంటానన్నారు. మీతోనే ఉంటా,అందరికీ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. వలస పక్షులను నమ్మొద్దని, ఓడినా, గెలిచినా కనబడరన్నారు. రాష్ట్రం బాగు పడాలన్నా, మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్నా టీడీపీని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై పెడుతారన్నారు. 20 లక్షల ఉద్యోగాల టీడీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. 40 ఏళ్లలోపు నిరుద్యోగులకు 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 19 నుండి 50 ఏళ్ల వరకూ ప్రతి మహిళకూ రూ. 1500 నెలనెలా అందిస్తామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి కింద ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. శాస్వత మంచినీటి వసతి కోసం గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తాన్నారు. రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరెస్పాండెంట్ కేఆర్. రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోందని, మహిళల పుస్తెలు తెగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, ప్రశ్నించిన వారిని హత్య చేసి పార్శిల్ ఇళ్లకూ పంపడం, చెత్త పన్ను, ఇంటి పన్నులను మూడు రెట్లు పెంచేయడం గమనిస్తూనే ఉన్నామన్నారు. స్థానికుడు, అనుభవజ్ఞుడైన పాశం సునీల్ కుమార్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఓట్లు వేయించాలని కోరారు. అంతకుముందు వివిధ ప్రయివేటు స్కూల్స్ నిర్వాహకులు ఆజీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంది మండలం బాలకృష్ణమనాయుడు, దశరథరామిరెడ్డి, టీడీపీ నాయకులు బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, చాన్ బాష, మస్తాన్ నాయుడు, నవకోటినాయుడు, చంద్రమోహన్, పవన్ కుమార్, రూపవతి మల్లి, జమీర్, పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న సంయుక్త మీనన్

## వరుసగా పలు చిత్రాల్లో ఆఫర్లు

తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయకుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇలా మంచి ప్రాజెక్టులతో వరసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న సంయుక్తకి ఇప్పుడు ఇంకో పెద్ద ఆఫర్ వచ్చిందని సమాచారం. అది దక్షిణాదిలో కాదు, ఏకంగా బాలీవుడ్ నుండి వచ్చిందని సమాచారం. హిందీలో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం సంయుక్త ని ఎంపిక చేసారని ఒక టాక్ నడుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా బాగుంటుంది అని, అందుకనే ఆమెని ముంబై పిలిపించారని, ఆమె ఈ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళ్లిందని తెలుస్తోంది. విమానాశ్రయంలో సంయుక్త వెళుతున్న ఫోటోస్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కేవలం ఆ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళుతోందని, త్వరలోనే ఆ సినిమా వివరాలు సంయుక్త ప్రకటించ వచ్చని తెలుస్తోంది. ఈ హిందీ సినిమా ఖరారైతే ఇటు దక్షిణాదిలో కొనసాగిస్తున్న విజయపరంపరని ఇప్పుడు అటు హిందీలో కూడా సంయుక్త కొనసాగిస్తుందని చెపుతున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**